క్లుప్తంగా

పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత



తరిగొప్పుల: పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను నూతన సాంకేతికత పరిజ్ఞానాన్ని ఉపయోగించి రోజుల వ్యవధిలో పట్టుకుని యాజమానికి ఎస్సై దూదిమెట్ల నరేష్ సోమవారం అందజేశారు. మండల పరిధిలోని బొంతగట్టునాగారం గ్రామానికి చెందిన యావగాని రాహుల్ ఈనెల 4వ తేదీన వ్యక్తిగత పని నిమిత్తం మండలకేంద్రానికి వచ్చాడు. ఈ క్రమంలో అబ్దుల్‌నాగారం వెళ్లే మార్గంలో బాధితుడికి చెందిన ఒప్పో కె10 సెల్‌ఫోన్ పోగుట్టుకున్నాడని తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సెంట్రల్ ఇక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ఐఎంఈఐ నంబర్ సాయంతో పోగుట్టుకున్న సెల్‌ఫోన్ పట్టుకుని బాధితుడికి అందజేశామన్నారు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనాలి

జఫర్‌గఢ్: తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేసి బాధిత రైతులను ఆదుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి జువారి రమేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. ఇటీవల ఆకస్మిక వర్షాలకు కొనుగోలు కేంద్రాలు, కల్లాల వద్ద ఉన్న ధాన్యం తడిసి మొలకెత్తిందన్నారు. ఇట్టి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో మిల్లర్లు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. వెంటనే తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. బొమ్మినేని వెంకట్‌రెడ్డి, రడపాక సత్యం, కూరపాటి చంద్రమౌళి, ఎండి జాఫర్, గట్టుమల్లు, అజయ్ పాల్గొన్నారు.

అన్నదానం



జనగామ రూరల్: పట్టణానికి చెందిన బల్లా శకుంతల జ్ఞాపకార్థం ఆమె భర్త, కుమారుడు మోహన్ భార్య పావని అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని రాజరాజేశ్వరీ వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మంతెన మణి, టీం సభ్యులు వంగ బీం రాజ్, నర్సింహులు, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

పాలకుర్తి టౌన్: సిరిసన్నగుడెంలో ఒంటెల వెంకటయ్య, మల్లంపల్లిలో తాళ్లపెల్లి వెంకటమ్మ, కొండ్ర మణికంఠ మృతి చెందారు. కాగా, బాధిత కుటుంబ సభ్యులను సోమవారం ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు పరామర్శించారు. కొడకండ్ల మార్కెట్ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, సొసైటీ చైర్మన్ బి అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆదుకోవాలని వేడుకోలు



జనగామ రూరల్: గీత వృత్తి చేసుకుని వచ్చిన డబ్బుతో ఏర్పాటు చేసుకొన్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్ అకాల వర్షం, ఈదురు గాలులతో ధ్వంసమవడంతో వ్యక్తి రోడ్డు పాలయ్యాడు. ప్రభుత్వం ఆర్థికసాయం అందజేసి ఆదుకోవాలని వేడుకున్నాడు. కాయా కష్టం చేసుకుని సంపాదించిన డబ్బుతో గానుగుపహడ్‌లో బాధితుడు గణేష్ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ ఏర్పాటు చేసుకున్నాడు. ఇటీవల కురిసిన వర్షాలు, ఈదురు గాలులకు షెడ్ పూర్తిగా ధ్వంసమైంది. అధికారులు గ్రామాన్ని సందర్శించి వెళ్లినప్పటికీ నేటికీ నష్ట పరిహారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. సుమారు రూ. 2 లక్షల సామగ్రి ధ్వంసమైందన్నారు. దీంతో 15 రోజులుగా అధికారుల చుట్టు తిరుగుతున్నా ఎవరు పట్టించుకోలేదని వాపోయాడు.

గురుకులాలకు ప్రభుత్వ స్థలాలు కేటాయించాలి

న్యూశాయంపేట: హనుమకొండ జిల్లావ్యాప్తంగా ఉన్న నాలుగు మైనార్టీ గురుకులాలకు ప్రభుత్వ స్థలాలు కేటాయించి పక్కా భవనాలు కట్టించాలని మైనార్టీ రైట్స్ ప్రొటెక్షన్ ఫ్రంట్, టీఎస్ - మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ (మెసా) నాయకులు కోరారు. ఈమేరకు గ్రీవెన్స్‌సెల్‌లో కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు సోమవారం వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎఫ్ అధ్యక్షులు డాక్టర్ రాజ్ మహ్మద్, గౌరవ అధ్యక్షుడు సయ్యద్ అక్బర్, టీఎస్ - మెసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోఫిక్ - ఉర్ - రహమాన్, నాయకులు మహ్మద్ అజీజ్, నన్నేసాబ్, హస్సేన్, మదార్‌సాబ్, మంజూర్ అలీ, మైనార్టీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ తాజొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణకే 'కంటివెలుగు'



జనగామ రూరల్: కంటి వెలుగు శిబిరంలో కౌన్సిలర్ శ్రీనివాస్



చిల్పూరు: సన్మానం పొందిన వైద్య సిబ్బంది

జనగామ రూరల్: అంధత్వ నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటివెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని 30 వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం కౌన్సిలర్ సోమవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రగిరి రఘువంశీ, సిబ్బంది వినయ్‌బాబు, స్వప్న, ఆశకార్యకర్తలు సునీత, సుజాత, ప్రశాంతి, ఆర్పీలు స్వప్న, శాంత, రజిత తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును వినియోగించుకోండి

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజల అంధత్వ నివారణకు ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలను గ్రామస్తులు అందరూ వినియోగించుకోవాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని లింగంపల్లిలో గ్రామ సర్పంచ్ కుందెన మల్లేశంతో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది కంటి పరీక్షలను చేయించుకోవడానికి బయటకు వెళ్లే వసతులు, స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారని, అంధత్వంతోనే కాలం వెల్లబుచ్చుతున్నారని అన్నారు. ఈ శిబిరాల్లో ఉచిత పరీక్షలతో పాటు అవసరమున్న వారికి కంటి అద్దాలను, మందులను కూడా అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గూడెపు లతశ్రీ, ఉప సర్పంచ్ బత్తిని భాస్కర్, వైద్యులు రమ్య, ఆప్తాల్మిక్ ప్రవీణ్, సిబ్బంది హబీబ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందికి సన్మానం

చిల్పూరు: గార్లగడ్డతండాలో నాలుగు రోజుల క్రితం కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. గిరిజన తండా కావడంతో డాక్టర్లు, వైద్యసిబ్బంది ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకునేలా ప్రోత్సహించి వందశాతం విజయవంతం చేశారు. కాగా, సోమవారం ముగింపు సందర్భంగా సర్పంచ్ భూక్య తులసి, నాయకులు మాలోత్ రమేష్‌నాయక్, కలకోల రజనీకుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని ఘనంగా సన్మానించారు. హెచ్ఈఓ చాడ బుచ్చిరెడ్డి, డాక్టర్ రాగలత, ప్రవళిక, స్వప్న, సుమలత, సునంద, శ్రీలత, సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న సీఐ శ్రీనివాస్

జనగామ రూరల్: గ్రామాల్లో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడతాయని సీఐ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని చీటకోడూర్‌లో సర్పంచ్ కొత్త దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో ట్రాక్టర్ యూనియన్ సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సీఐ ప్రారభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బొట్ల సాయిలు, రావుల రాజయ్య, దూపటి సోమయ్య, ఎలబోయిన శ్రీశైలం, వెంకటేష్, ఐలయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

యువత సమాజ హితానికి పాటుపడాలి



సుందర్‌రాంరెడ్డి జన్మదిన వేడుకల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

దేవరుప్పుల: సమాజహితం కోరినప్పుడే తగిన గుర్తింపు లభిస్తుందని రాష్ట్రపంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని సింగరాజ్‌పల్లిలో కుట్టు శిక్షణకేంద్రాన్ని పరిశీలించిన అనంతరం బీఆర్‌ఎస్ మండల నాయకుడు పల్లా సుందర్‌రాంరెడ్డి జన్మదిన వేడుకల్లో మంత్రి పాల్గొని ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువత సమాజహితంకోరే దిశలో రాజకీయాల్లో రాణించడం ద్వారా ఉజ్వలభవిష్యత్ అనివార్యంగా లభిస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతంలో సుందర్‌రాంరెడ్డి పాత్ర స్ఫూర్తిదాయకమని అభినందించారు. అనంతరం సీతారాంపురం అనాథశరణాలయంలో సుందర్‌రాంరెడ్డి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బస్వ మల్లేశం, సాయిలు, మండల ప్రధానకార్యదర్శి చింత రవి, అధికారప్రతినిధి హన్మంతు, యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డం రాజు, మార్కెట్‌డైరెక్టర్ నర్సింహులు, మహేష్, మదార్, నగేష్, శంకర్, రమేష్, చిరంజీవి, శ్రీకాంత్, రాజు, శ్రీను, శరణాలయ నిర్వహకుడు బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



జనగామ: హైదరాబాద్‌కు తరలుతున్న పొన్నాల వర్గీయులు



జనగామ: హైదరాబాద్‌కు వెళ్తున్న కొమ్మూరి వర్గీయులు

జనగామ: హైదరాబాద్ సరూర్‌నగర్‌లో ఏఐసీసీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ ముఖ్య అతిథిగా హాజరుకానున్న యువ సంఘర్షణ సభకు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య వర్గీయులు వేర్వేరుగా సోమవారం తరలివెళ్లారు. ముఖ్య నాయకులు ర్యాలీలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. కొమ్మూరి వర్గీయులు సేవాదళ్ రాష్ట్ర ఆర్గనైజర్ సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బనుక శివరాజ్ యాదవ్, మోటే శ్రీనివాస్, లింగాల నర్సిరెడ్డి, ఎంపీటీసీలు మెరుగు బాలరాజు, కొమ్మురాజుల పరశురాములు, దాసరి శేఖర్, లింగాల రాజేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శీలం కొండల్‌రెడ్డి, పిట్టల సతీష్, జాయ మల్లేష్ పిక్క బీరప్ప, బిర్రు సత్యనారాయణ, బొరెల్లి సిద్దులు తదితరులు, పొన్నాల వర్గీయులు ఉన్నారు.



పాలకుర్తి నుంచి..

పాలకుర్తి: హైదరాబాద్‌లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ పాల్గొనే యువ సంఘర్షణ సభకు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు. పీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ, కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, నాయకులు బైకాని మల్లేశం, చిలువేరు పెంటయ్య, గాదెపాక భాస్కర్, మాదాసు హరిష్, బైరు భార్గవ్, గోనె మహేందర్ రెడ్డి ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో రేణుకా ఎల్లమ్మ బోనాలు

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఇప్పగూడెంలో నిర్వహిస్తున్న గౌడ కులస్తుల ఆరాధ్యదైవమైన శ్రీ కంఠమహేశ్వరస్వామి-సురమాంబదేవి, రేణుకా ఎల్లమ్మ-జమదగ్ని మహర్షి విగ్రహ ప్రతిష్ఠాపన, కల్యాణ మహోత్సవాల్లో భాగంగా సోమవారం భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను చేపట్టారు. ఉత్సవ కమిటీ చైర్మన్ మందపురం ఎల్లగౌడ్ ఆధ్వర్యంలో కమిటీ బాధ్యులు, గౌడ కులస్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు చేపట్టారు. ఉదయం పుట్టకు దనిపోయుట, గ్రామ దేవతల పూజలు, మధ్యాహ్నం శ్రీ కంఠమహేశ్వరస్వామి బోనాలు, స్వామివారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం పుట్ట బంగారం తేవడం, రేణుక ఎల్లమ్మ అమ్మవారికి బోనాల సమర్పణ, పట్నాలు వేయడం, రాత్రి అమ్మవారికి కల్యాణం ఘనంగా నిర్వహించారు. పూజలలో కల్యాణ ఉత్సవ కమిటీ చైర్మన్ మందపురం ఎల్లగౌడ్, గౌరవ అధ్యక్షురాలు, ఎంపీటీసీ గండి విజయలక్ష్మీ, వర్కింగ్ ప్రెసిడెంట్, పీఏసీఎస్ డైరెక్టర్ చట్ల యాకయ్య, గౌడ సంఘం అధ్యక్షుడు చట్ల యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్లు పల్లె రవీందర్, పల్లె లక్ష్మీనారాయణ, కుర్ర ఉప్పలయ్య, మందపురం అంజయ్య, రామగోని సతీష్ పాల్గొన్నారు.



బోనాలతో వెళ్తున్న గౌడ కులస్తులు



ఉత్సవ కమిటీ బాధ్యులతో కుమార్

ప్రత్యేక పూజలు

కాగా, ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూతాటి కుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

భారత రాజ్యాంగ గ్రంథాన్ని అందజేయాలి



రఘునాథపల్లి: డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు



బచ్చన్నపేటలో..

రఘునాథపల్లి: దేశాన్ని నడిపిస్తున్న భారత రాజ్యాంగం గ్రంథాన్ని పౌరులందరికి ఉచితంగా అందజేయాలని ధర్మ సమాజ్‌పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్క ప్రభాకర్ డిమాండ్ చేశారు. రాజ్యాంగం గ్రంథం ఉచితంగా ప్రజలకు అందజేయాలనే డిమాండ్‌తో కూడిన వినతి పత్రాన్ని సోమవారం పార్టీ నాయకులతో కలిసి తహసీల్ కార్యాలయంలో డిప్యూటి తహసీల్దార్‌కు అందజేశారు. కార్యక్రమంలో డీఎస్పీ నాయకులు మధు, రవి పాల్గొన్నారు.

బచ్చన్నపేట: భారత రాజ్యాంగ గ్రంథాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా పంపిణీ చేయాలని ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు కిష్టయ్య అన్నారు. ఈ మేరకు సోమవారం పలు సమస్యల వినతి పత్రాన్ని మండల కేంద్రంలోని తహసీల్దార్ వినయలతకు అందించారు. ప్రధాన కార్యదర్శి రవి, కోశాధికారి రాములు, బాలు, రవి, ప్రశాంత్, శ్రీను, క్రాంతి, , భాను పాల్గొన్నారు.

శివాలయంలో మహాయజ్ఞం



రఘునాథపల్లి: మండలంలోని ఇబ్రహీంపూర్ శివాలయంలో హనుమాన్ మాలధారులు సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో మహాయజ్ఞం, హోమం నిర్వహించారు. గురుస్వామి పాండు వేద మంత్రోచ్ఛారణాల మధ్య ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు గ్రామంలో హనుమాన్ మాలదారులు నగర సంకీర్తనలు చేశారు. మాలధారులు నిమ్మల సారయ్య, నూనె మల్లేష్, దొరగొల్ల మహేష్, తాళ్లపల్లి రాజు, సింగారపు లక్ష్మణ్, కొండ ఉదయ్, నోముల మణి, మేడిపల్లి సురేష్, దొరగొల్ల రాములు, మారబోయిన యాకన్న, మధు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

జనగామ రూరల్: మండలంలోని వడ్లకొండలో కల్లుగీత కార్మిక సంఘం గ్రామ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడుగా నామాల మల్లయ్య, అధ్యక్షుడుగా నామాల ఎల్లేష్, ఉపాధ్యక్షుడుగా నామాల రవి, కార్యదర్శిగా నరేందర్, సహాయ కార్యదర్శి హరీష్, కోశాధికారిగా బుషిగంపల శంకర్, ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎల్లేష్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి, గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత తెలిపారు.



నూతన కమిటీ సభ్యులు

సంక్షిప్తంగా..

ఆత్మ రక్షణకు కరాటే దోహదం

బచ్చన్నపేట: ఆత్మ రక్షణకు ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకొని నిర్భయంగా జీవించాలని కరాటే బ్లాక్ బెల్ట్ 6 డాన్ పిచ్చెట్టి విక్రమ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో చాలా అరాచకాలు, అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయన్నారు. ముఖ్యంగా మహిళలు కరాటేను నేర్చుకోవాలన్నారు. ఈ నెల 10వ తేదీన మండల కేంద్రంలోని రామకృష్ణ విద్యాలయంలో కరాటే ఉచిత క్లాసులను ప్రారంభిస్తున్నామని మండలంలోని అన్ని గ్రామాల విద్యార్థులు వినియోగించుకోవాలని తెలిపారు.

నిత్యావసర సరుకుల అందజేత



పాలకుర్తి టౌన్: ఇటీవల మండల కేంద్రానికి చెందిన చిట్యాల సోమక్క మృతి చెందింది. కాగా, సోమవారం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయురాలు గబ్బెట విజయ సాయంతో బాధిత కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడీ హరిష్ సభ్యులు చిట్యాల రఘు, యాకన్న పాల్గొన్నారు.

ఆర్థికసాయం



పాలకుర్తి టౌన్: మండలంలోని మల్లంపల్లికి చెందిన కల్లుగీత కార్మికుడు గర్వందుల కుమారస్వామి తాటి చెట్టుపైనుంచి పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. కాగా, సోమవారం బీసీ వెల్ఫేర్ కార్యాలయంలోని టాడీ కార్పొరేషన్ నుంచి తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.15,000 ఆర్థిక సాయాన్ని ఎస్సీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ కొర్నేలియస్, జూనియర్‌అసిస్టెంట్ ఆర్ కిరణ్ కుమార్ అందజేశారు. బాల్నే వెంకటమల్లయ్య, రమేష్‌గౌడ్, నాగన్న, మహేష్, కుమారస్వామి పాల్గొన్నారు.

11వ రోజుకు చేరిన కార్యదర్శుల సమ్మె



బచ్చన్నపేట: సమ్మెకు మద్దతు తెలుపుతున్న సర్పంచ్‌లు



తరిగొప్పుల: సమ్మెలో పాల్గొన్న జేపీఎస్‌లు



నర్మెట: జేపీఎస్‌ల సమ్మెకు మద్దతు తెలుపుతున్న సేవాలాల్ సేన



జనగామ రూరల్: నిరసన తెలుపుతున్న జేపీఎస్‌లు

బచ్చన్నపేట: ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పట్టించుకోవడం లేదని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సోమవారం 11వ రోజు సమ్మెను కొనసాగించారు. కాగా, సమ్మెకు సర్పంచ్‌లు మానపేట రవీందర్‌రెడ్డి, వడ్డెపల్లి మల్లారెడ్డిలు మద్దతు తెలిపారు. కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు ప్రశాంత్ ఆచార్య, ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్, కోశాధికారి సతీష్‌రెడ్డి, కార్యదర్శులు పాల్గొన్నారు.

జనగామ రూరల్: తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారించాలని చేపడుతున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమ్మె కొనసాగుతోంది. మండల అధ్యక్షుడు ఎం. రాజు సోమవారం సమ్మెను ప్రారంభించి మాట్లాడారు. రాజు, మధు, రేణుక, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులకు విరాళం అందజేత

తరిగొప్పుల: పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మెకు మండలంలోని వాచ్యాతండా, జాలుబాయి తండా సర్పంచులు బానోతు రవి,సబావత్ కాశీ రూ.10,000 విరాళం అందజేసి సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు. అదేవిధంగా క్రమబద్ధీకరించాలనే నినాదాలను చేతులపై మెహిందీ వేసుకుని జేపీఎస్‌లు వినూత్న నిరసన తెలిపారు. భూక్య రాజేందర్, భూక్య లింగం, మహేందర్, మమత, హరిత, నవనీత పాల్గొన్నారు.

కొడకండ్ల: తమను రెగ్యులరైజ్ చేయాలనే ప్రధాన డిమాండ్‌తో నిరవధిక సమ్మె బాట పట్టిన జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు సోమవారం సమ్మెను కొనసాగించారు. సంపత్, రేణ,వంశీధర్‌రెడ్డి, కోట బయ్యన్న, జ్యోతి, సందీప్, సోమేశ్, ఉపేందర్, సునయణ, రత్నమాల, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

సేవాలాల్ సేన సంఘీభావం

నర్మెట: తమ డిమాండ్ల సాధనకోసం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ కార్యదర్శులు చేపట్టిన దీక్ష 11వ రోజుకు చేరుకుంది. కాగా, మండల సేవాలాల్ సేన సోమవారం సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా సేన అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ బంగారు తెలంగాణ సాధన దిశగా అభివృద్ధి కార్యక్రమాల అమలుతో గ్రామాలను తీర్చిదిద్దుతున్న కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ు సుమన్, శ్రీను, రామన్న, రవీందర్ సురేష్ తదితరులు ఉన్నారు.

కనీస వసతులు కల్పించాలి



పని ప్రదేశాన్ని పరిశీలిస్తున్న వెంకటేశ్వర్లు

బచ్చన్నపేట: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు పని ప్రదేశంలో కనీస వసతులను కల్పించాలని ఎస్‌జీఓ ప్రతినిధి రాపెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఈజీఎస్ కూలీలు చేస్తున్న పని ప్రదేశంలోకి వెళ్లి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కూలీల పని వివరాలకు సంబంధించిన వారం రోజుల పట్టికను వారికి అందించడం లేదన్నారు. అలాగే తాగు నీటి వసతి కల్పించడం, వేసవి కాల రాయితీని అందించడం లేదన్నారు. అలాగే నీడ వసతి, పనిముట్లకు అందించాల్సిన ఖర్చులను కూడా ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కూలీలకు న్యాయంగా అందాల్సిన రాయితీలు, వసతులను తప్పకుండా కల్పించాలని అన్నారు. నాయకులు, ఈజీఎస్ కూలీలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎమ్మెస్పీ నిరసన దీక్షలు



స్టేషన్‌ఘన్‌పూర్: దళితబంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టాను సీఎం కేసీఆర్ తక్షణమే బహిరంగ పర్చాలని మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో డివిజన్‌కేంద్రంలో చేపట్టిన నిరసన దీక్ష సోమవారం 7వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెస్పీ నియోజకవర్గ నాయకుడు రడపాక ఆదాం మాట్లాడారు. దళితబంధులో అవినీతికి పాల్పడిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను శిక్షించకుండా సీఎం కేసీఆర్ వెనకేసుకురావడమంటే అవినీతిని ప్రోత్సహించినట్లే అన్నారు. అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు జెరిపోతుల సుధాకర్, సందెన రవీందర్, గోవిందు ఇసాక్, గాదె శ్రీధర్, నలిమెల నాగరాజు, చాడ ఏలియా, ఆరూరి శ్రీనివాస్, నవీన్, రాంచందర్ పాల్గొన్నారు.